RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | మంగళవారం 18-03-2025

సంపుటి : 2 | సంచిక : 281 | పేజీలు : 8 | వెల రూ. :5/-

## నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత



2 లో

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు



### శాసనసభలో సీఎం రేవంత్ కామెంట్స్..

- కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు
- తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నాం
- పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు
- ఏపీలో కూడా ఇదే పేరుతో యూనివర్సిటీ ఉంది.
- అందుకే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నాం.
- తెలుగు వర్సిటీ ఆయన పేరు పెట్టాలని గత శాసనసభలోనే నిర్ణయించాం.
- రాజకీయాలు కలుషితం అయ్యాయో.. ఆలోచనలు కలుషితం అయ్యాయో తెలియదు.
- బల్కంపేట నేచర్ క్యూర్ ఆసుపత్రికి రోశయ్య పేరు పెడతాం.
- తెలంగాణ వచ్చాక ఆర్టీసీ పేరును కూడా మార్చుకున్నాం

తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు.

2 లో



## ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమేంటి

### ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు":** ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్ట్ అయిన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్‌కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 6 గ్యారంటీలతో

మిగతా 3లో



## కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు

### అత్యాచార బాధితుల తల్లిదండ్రులకు సుప్రీంకోర్టు అనుమతి

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజేలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీబీఐని ఆదేశించాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది.

3 లో

## ఇది తెలంగాణ ఫాలింగ్



- బడ్జెట్ లో 71 వేల కోట్ల రూపాయల తగ్గింపు దారుణం
- అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వాస్తవిక బడ్జెట్ పెడ్తున్నామని భట్టి విక్రమార్క గొప్పగా చెప్పారు
- కేసీఆర్ పై ద్వేషంతో కాళేశ్వరం బంద్ పెట్టి వ్యవసాయం నాశనం చేశారు
- రేవంత్ వంటి పిచ్చోడి చేతిలో తెలంగాణ రాయి అయిపోయింది

2 లో



## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ

### చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లిన పవన్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం
- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు కేబినెట్
- కేబినెట్ భేటీ ముగిశాక చంద్రబాబుతో పవన్ ప్రత్యేక సమావేశం

**అమరావతి, ప్రభాతసూర్యుడు:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీ ముగిశాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... సీఎం చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లారు. చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. టీచర్ల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. రాజధానిలో భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాలకు కూడా నేటి మంత్రి వర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

చేనేత కార్మికుల ఇళ్లకు

మిగతా 5లో



## రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిపోతోంది

- ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2 లో

## మిర్చి దండలు వేసుకొని బిఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన

- మిర్చి రైతులు సమస్యలు పరిష్కరించాలి
- 25వేల గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్సీలు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో తగ్గుతున్న పంటల విస్తీర్ణం..
- ప్రభుత్వం స్పందించాలని డిమాండ్
- మిర్చికి మద్దతు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తెలంగాణ మిర్చి పంటను సుగంధ ద్రవ్యాల బోర్డు నుంచి ఆహార పంటల జాబితాలో చేర్చాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీల డిమాండ్..




నిన్నటివరకూ పసుపు రైతుల సమస్యలు, పసుపు పంటకు మద్దతు ధర లేకపోవడంపై బీఆర్ఎస్ నేతలు పోరాటం చేశారు. పసుపు బోర్డు ప్రకటనతో నిజామాబాద్ రైతుల కష్టాలు తీరలేదని ఎమ్మెల్సీ కవిత పలుమార్లు వ్యాఖ్యానించారు. తాజాగా మిర్చి రైతుల సమస్యలపై అసెంబ్లీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు.

2 లో

## ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

- 74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం
- పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు
- జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు
- ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్



2 లో



## జిల్లాలో ఏటా గడ్డు పరిస్థితులే

- పంటలు పండిరచినా దక్కని ధరలు
- పసుపు రైతులను పట్టించుకోని పాలకులు

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు.

## నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

హైదరాబాద్,ప్రభాత సూర్యుడు :

రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 3840 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్ (టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిపోతోంది

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామని, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ. లక్ష కోట్ల మేర పెట్టుబడులకు సంస్థలతో ఎంవోయూలు ఉన్నాయన్నారు. కాలుష్య రహిత, తక్కువ ధరకు విద్యుదుత్పత్తికి దోహదం చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.వినూత్న పరిష్కారాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల పెంపునకు క్లీన్ ఎనర్జీ పాలసీ`2024ను ఆవిష్కరించారు.ఆ తర్వాత, ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రం స్వతంత్ర పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, తేలియాడే సౌరశక్తి, వ్యర్థాల నుండి శక్తి, గ్రీన్ హైడ్రోజన్ వంటి 2030 నాటికి 20 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి, 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారని భట్టి చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ప్రోత్సహించడానికి పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిపోతోందని తెలియజేశారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నామని, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ విద్యుత్ ప్రోత్సాహానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ. లక్ష కోట్ల మేర పెట్టుబడులకు సంస్థలతో ఎంవోయూలు ఉన్నాయన్నారు. కాలుష్య రహిత, తక్కువ ధరకు విద్యుదుత్పత్తికి దోహదం చేస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## జిల్లాలో ఏటా గడ్డు పరిస్థితులే



నిజామాబాద్, ప్రభాతసూర్యుడు:

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాక పోతుందన్న అతి ధీమాతో పంటలను సాగు చేస్తున్న రైతన్నలను అతివృష్టి, అనావృష్టి, చీడపీడల బెడద, మద్దతుధర కరువై గోస పడుతున్నారు. ప్రస్తుతం పసుపు ధరలు రైతులను దెబ్బతీసాయి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా పెద్దగా లాభం లేదని రైతులే వాపోతున్నారు. దీనిపై అధ్యయనం చేయల్సి ఉంది. పసుపు రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయం తప్ప మరే ఇతర రంగంలోనూ పరిజ్ఞానం లేకపోవడంతో గత్యంతరం లేక సాగు పనులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా లక్షా 42వేల మంది రైతులు ఉన్నారు. మొత్తం 5లక్షల 75వేల ఎకరా ల సాగుభూమి అందుబాటులో ఉంది. మరో లక్షా ఎకరాల వరకు పోడు భూమి ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే పండిరచడంతో.. యాసంగిలో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకా లు అన్నదాతకు అండగా నిలుస్తున్నా.. బిందు సేద్యం, చిన్న నీటి పథకాలపై నిం దూ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియంత్రణ లేకపోవడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతన్నలు కుదేలవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. కొనుగోళ్లకు కొర్రీలే..పండిరచిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి.

కొద్ది మొత్తంలో పంటలు కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట కొనుగోళ్లలోనూ తేమశాతం పేరిట కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కంది పంట కొనుగోళ్లలోనూ అధికారులు ఇదే తీరును ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుధర కంటే బయట మార్కెట్ లోనే ధర ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం వివిధ రకాలుగా కోతలు పెట్టి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతుల కష్టమంతా దళారుల పాలే అవుతోందని అన్నదాతలు వాపోతున్నారు. పాలకులు మారినా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. ప్రతియేటా పంట దిగుబడులు చేతికొచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిగుబడి రాక కొందరు అప్పుల భారం పెరిగిపోవడంతో, మరికొందరు బెంగ పెట్టుకొని ఉసురు తీసుకుంటున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిసాన్‌సెల్‌ను ప్రారంభించినా.. ప్రస్తుతం మున్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపి స్తోంది. రైతులు ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తున్నారు. నీటి ఆధారంగా పండిరచే వరి పంట జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాల లోపే ఉందంటే నీటి వసతి ఏ మేరకు ఉందో తెలు స్తూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 75వేల ఎకరాల సాగుభూమి ఉండగా.. కేవలం 2లక్షల 40వేల ఎకరాలకు మాత్రమే చెరువులు, బావులు, బోరుబావులు, కుంటలు, కాల్వలు, ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి అందుతోంది. మిగితా ఎకరాలలో వర్షాధారం ద్వారానే పంటలు పండిరచాల్సి వస్తుంది. జిల్లాలో ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో సగం ఆయకట్టుకే నీరందించే పరిస్థితి ఏర్పడిరది. గత కొన్నేళ్లుగా పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న కోర్టాచనకా బ్యారేజీకి నిధుల కటకటతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. అలాగే ఇప్పటికీ కుప్టి ప్రాజెక్టు పునాదులు కూడా పడడం లేదు. ఇదిగో.. అదిగో అంటూ నేతలు ఊరిస్తూ వస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వం ఒకపక్క రైతు ఆత్మహత్యలను నివారించామని చెబుతున్నా.. జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. సరైన పంట దిగుబడులు రాక కొందరు, చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు ఉసురు తీసుకుంటూనే ఉన్నారు. అరకొరగా బీమా సొమ్మును అం దిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందే తప్ప, రైతు ఆత్మహత్యల నివారణకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. అలాగే పండిరచిన పంటలను అమ్ముకునేందుకు కూడా రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ పక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడిరచారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ‘తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు. దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం‘ అని సీఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు.

## ఇది తెలంగాణ ఫాలింగ్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

అసెంబ్లీలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మీడియా తో మాట్లడారు. 70 వేల కోట్ల ఆదాయం తగ్గిందని సీఎం ఒప్పుకున్నారు. తెలంగాణ రైజింగ్ అంటూనే ఈ తగ్గింపు ఏమిటి? ఇది ముమ్మాటికి తెలంగాణ ఫాలింగని కేటీఆర్ అన్నారు. ఇంతకంటే రాష్ట్రానికి ఘోరమైన అవమానం ఇంకోటి ఉండదు. బడ్జెట్ లో 71 వేల కోట్ల రూపాయల తగ్గింపు దారుణం. లంగాణలో వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతున్నాయని ప్రభుత్వం గొప్పగా చెప్తుంటే మరి అదాయం ఏట్లా తగ్గింది?బంగారం లాంటి రాష్ట్రాన్ని అప్పజెప్పితే, కాన్సర్ అంటూ మాట్లాడి రేవంత్ సర్వనాశనం చేశాడు.ఏఏ రంగాల్లో వృద్ధి పెరిగిందో బడ్జెట్ లో చెప్పాలి? దానితో వచ్చే అదాయం పెరిగిన తీరు చెప్పాలి. బడ్జెట్ కంటే ముందే నేరాన్ని అంగీకరించి అప్రూవర్ గా రేవంత్ మారారు. ప్రభుత్వం పూర్తి అట్టర్ ఫ్లాఫ్ అని సీఎం స్వయంగా ఒప్పుకున్నారు. ఎవరైనా ముఖ్యమంత్రి ఇండ్లు కడతారు... కానీ,కూలగొడతారా? ఆదాయం పెంచే తెలివి ఈ ప్రభుత్వానికి అస్సలు లేదు. గాల్లో మేడలు కట్టడం లేదని, వాస్తవిక బడ్జెట్ పెడ్తున్నామని భట్టి విక్రమార్క గొప్పగా చెప్పారు. ఇన్నాళ్లు మేము చెప్పిందే నిజమైందని ఒప్పుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి సీఎం విధానాలే కారణమని అన్నారు.కేసీఆర్ పై ద్వేషంతో కాళేశ్వరం బంద్ పెట్టి వ్యవసాయం నాశనం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో విఫలమైనది అని చెప్పినప్పుడు వినలేదు. బడ్జెట్ కోతతోనే అదే నిజమైంది. రేవంత్ ఏడాది కాలంగా చేసిందంతా నెగటివ్ పాలిటిక్స్, అక్రమ నిర్బంధాలు, తెలంగాణను కాన్సర్ అంటూ రాష్ట్ర పరువు తగ్గించడం వంటి అడ్డమైన మాటల వల్లనే తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు.

రేవంత్ పాలనపై కెటిఆర్ మాట్లాడుతూ రేవంత్ వంటి పిచ్చోడి చేతిలో తెలంగాణ రాయి అయిపోయింది. ముఖ్యమంత్రి అయిన మొదటి ఏడాదిలోనే రేవంత్ రెడ్డి ఫెయిల్ అయిండు అనదానికి ఇదే నిదర్శనం. మొదటి సంవత్సరం పరీక్షలో ముఖ్యమంత్రి దారుణంగా విఫలమయ్యాడు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైంది. ఎలాంటి ఆర్థిక మాంద్యం లేకుండానే, కోవిడ్ వంటి సంక్షోభం లేకుండానే ఆర్థిక పరిస్థితి దిగజారింది.కేంద్రంతో మంచిగా ఉన్నానని చెప్తున్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి అదనంగా తెచ్చింది ఏమిటి? రేవంత్ రెడ్డి డీల్లీ పర్యటనల వలన కేంద్రం నుంచి తీసుకొచ్చి నిధులు, చేసిన లాభం ఏమిటి? ముఖ్యమంత్రి ఫెయిల్ అయినట్లు నేరుగా చెప్పాడు. బడ్జెట్లో కోత అంటే ఇన్ని రోజులు మేము చేసిన విమర్శలు అన్నీ నిజమే. కేసీఆర్ గారి మీద ఉన్న కోపంతో, పంటలు ఎండబెట్టడంతో ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం నుంచి కాంట్రిబ్యూషన్ తగ్గింది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో ఆర్థిక వ్యవస్థ మరింతగా దిగజారింది.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పట్టణాలు, గ్రామాల్లో దిగజారడానికి కారణం పూర్తిగా రేవంత్ రెడ్డి మాత్రమేనని అన్నారు.ఢల్లీకి 40 సార్లు కాకపోతే 400 సార్లు పోయి ప్రధానమంత్రి మోడీ, రాహుల్ గాంధీ కాళ్లు పట్టుకో, మాకేం సమస్య లేదు, కానీ తెలంగాణకి ఎన్ని నిధులు తెచ్చినావో చెప్పు? కేంద్రంతో సఖ్యతతో ఉండి సాధిస్తామని అన్నారు... ఏం సాధించారు? తెలంగాణ ప్రజలు విచక్షణతో ఆలోచించి రెండుసార్లు మాకు అవకాశం ఇచ్చినారు, కాబట్టి తెలంగాణ బలంగా నిలబడిరది. రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి తో సమైక్యాంధ్ర పాలకులు అన్నమాటలు నిజమవుతున్నాయి. తెలంగాణకి నాయకత్వ లక్షణాలు లేవు, చేతకాదు, పరిపాలన చేయడం రాదన్న ఆరోపణల్ని తన పాలనతో రేవంత్ రెడ్డి నిజమే అని నిరూపిస్తున్న ట్టు కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి 2014లో గనుక ఉండుంటే తెలంగాణ విఫలరాష్ట్రంగా మిగిలిపోయేది. మా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వం యొక్క బట్టలు విప్పి అసెంబ్లీలో నిలబెట్టాడు.ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించిన ప్రభుత్వం చేసిన న్యాయాన్ని అసెంబ్లీలో ఎండగట్టాడు. ఏడువేల మందికి పైగా విద్యార్థులు, తెలంగాణ బిడ్డలు విదేశాలకు చదవుకోవడానికి వెళ్లి బాగా ఇబ్బంది పడుతున్నారు. భూములు అమ్మకూడదని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఇప్పుడెందుకు వస్తలేడు..గతంలో అక్కడికి వచ్చి ఫోజులు కొట్టి పోయిండు కదా? రాహులు ఎందుకు స్పందించడం లేదు. రాహుల్ స్పందించాలని అన్నారు.

## ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

అమరావతి, ప్రభాతసూర్యుడు:

జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. ’గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను’ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ’గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారుల పై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్టర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు.

చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీనేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బంధువులను మస్టర్‌లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇతర పార్టీల వారికి మస్టర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హమీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

## మిర్చి దండలు వేసుకొని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీల నిరసన

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:


నిన్నటివరకూ పసుపు రైతుల సమస్యలు, పసుపు పంటకు మద్దతు ధర లేకపోవడంపై బీఆర్ఎస్ నేతలు పోరాటం చేశారు. పసుపు బోర్డు ప్రకటనతో నిజామాబాద్ రైతుల కష్టాలు తీరలేదని ఎమ్మెల్సీ కవిత పలుమార్లు వ్యాఖ్యానించారు. తాజాగా మిర్చి రైతుల సమస్యలపై అసెంబ్లీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. శాసనమండలి ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీల వినూత్న నిరసన తెలిపారు. మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మిర్చి దండలు వేసుకొని నిరసన తెలిపారు. 25వేల గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు.

**మిర్చికి మద్దతు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ డిమాండ్**

ఎమ్మెల్సీ కవిత, మధుసూదనాచారి, మహమూద్ అలీ తదితరులు నిరసలో పాల్గొని మిర్చి పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతుల్ని ఆదుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. ‘తెలంగాణ రాష్ట్రంలో గత సీజన్లో 4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు అయింది. కానీ ధర లేకపోవడంతో ఈ సీజన్లో సగానికి విస్తీర్ణం తగ్గిపోయింది. కేవలం 2 లక్షల 40 వేల ఎకరాల విస్తీర్ణానికి మిర్చి పంట తగ్గిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి నాఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి మద్దతు ధర క్వింటాల్ కు 25 వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని’ డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో తగ్గుతున్న పంటల విస్తీర్ణం..**

తెలంగాణ మిర్చి పంటలు విదేశీ ఎగుమతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీల డిమాండ్ చేశారు. తెలంగాణ మిర్చి పంటను సుగంధ ద్రవ్యాల బోర్డు నుంచి ఆహార పంటల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రైతులు లేనిదే రాజ్యం లేదని నినాదాలు చేశారు. మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి రైతులకు మద్దతు లేకపోవడంతో బీఆర్ఎస్ హయాంతో పోల్చితే.. కాంగ్రెస్ పాలనలో పలు పంటలు పండించే విస్తీర్ణం తగ్గిపోతోందని ఆరోపించారు.




18.03.2025 మంగళవారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

### వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య

**జగిత్యాల, ప్రభాతసూర్యుడు:**

కొండపైన తాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ



సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.



# స్కాలర్ షిప్ లను 2022లో కేంద్రం నిలిపివేసింది

### రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడింది : మంత్రి సీతక్క

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

పిల్లలకు పౌష్టికాహారం అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి సీతక్క తెలిపారు. విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆమె శాసన సభలో మాట్లాడుతూ.. విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలు కూడా 212 శాతం పెంచామని చెప్పారు. కల్తీ ఆహారం వంటి ఘటనలపై వెంటనే చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. మహిళా ఐఎఎస్ అధికారులు నైట్ హాల్ట్ చేయాలని చెప్పామని, వివిధ హోదాల్లోని రాజకీయ నాయకులు కూడా నైట్ హాల్ట్ చేస్తున్నారని వెల్లడిరచారు. ఎనిమిదో తరగతి వరకు అందించే స్కాలర్ షిప్ లను 2022లో కేంద్రం నిలిపివేసిందని మండిపడ్డారు. కేంద్రం డైట్ ఛార్జీలు, స్కాలర్ షిప్ ల నిలిపివేతతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడిరదని సీతక్క పేర్కొన్నారు.



# ఇది గాంధీ భవన్ కాదు..అసెంబ్లీ

### కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తి న అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.



# 42 గోడలు దూకడం కెటిఆర్ కు అలవాటు

### మంత్రి కొండా సురేఖ ద్వజమ్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

గోడలు దూకడం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అలవాటని, ఆ అలవాట్లే అందరికీ ఉంటాయనుకుంటున్నారని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ట్యాపింగ్, స్టింగ్ ఆపరేషన్లు చేయడం మీకు అలవాటే కదా అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పై స్టింగ్ ఆపరేషన్ చేశారా? అని ప్రశ్నించారు. కెబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉంటుందనుకోవడం లేదని చెప్పారు. తిరుపతిలో తెలంగాణ మంత్రుల లెటర్లు అనుమతించాలని?త్వరలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడును కలిసి కోరతానని తెలిపారు.బిజెపి సభ్యులు వివాదాలు సృష్టించాలని చూస్తున్నారని వెల్లడిరచారు. తెలంగాణను వ్యతిరేకించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, కేంద్ర సంస్థలకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదని తెలియజేశారు. దేవదాయ శాఖ పరిధిలోని భూములను రక్షిస్తామని, అన్యాక్రాంతం కాకుండా మహిళలకు లీజ్ కు ఇస్తామని పేర్కొన్నారు. అన్ని దేవాలయాలను ఒకే గొడుగు కిందకు తెస్తామని, ప్రతి ఆలయ ఖర్చులు థర్డ్ పార్టీతో ఆడిట్ చేపిస్తామని కొండా సురేఖ స్పష్టం చేశారు.



# రాజ్ నాథ్ సింగ్‌తో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సమావేశం

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఆమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం బలోపేతంపై చర్చించారు. ఒక రక్షణ ఒప్పందపైన కూడా చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. తులసి గబ్బర్డ్‌తో సమావేశమైన విషయాన్ని సామాజిక మాధ్యం 'ఎక్స్'లో రాజ్ నాథ్ సింగ్ షేర్ చేశారు. రక్షణ, సమాచార షేరింగ్‌తో పాటు, ఇండియాయూఎస్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమావేశంలో ఉభయులూ చర్చించినట్టు చెప్పారు. ట్రంప్ రెండో విడత కార్యవర్గంలోని సీనియర్ స్థాయి అధికారి భారత్ పర్యటించడం ఇది మొదటిసారి. రెండున్నర రోజుల పర్యటనలో భాగంగా ఆదివారంనాడు న్యూఢిల్లీకి వచ్చిన ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లో కూడా పాల్గొన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబల్‌తోనూ ఆదివారం సాయంత్రం గబ్బర్డ్ సమావేశమయ్యారు. భారత్, అమెరికా మధ్య భద్రతారంగంలో బంధాన్ని బలోపేతం చేసుకోవడంతో ఉభయులూ చర్చించారు. ఇండోపసిఫిక్, ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలు కూడా చర్చించినట్టు సమాచారం.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

- అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- దళారులను నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దు
- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెగడపల్లి (ధర్మపురి), ప్రభాతసూర్యుడు :**



ధవాఖానాలలో చికిత్సలు చేయించుకున్న పేద వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని, ప్రభుత్వ పరంగా పేద ప్రజలను ఆదుకుని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని, అర్హులైన పేదవారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని 28 లక్షల 88 వేల 5 వందల రూపాయల విలువ గల 88 సిఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన 88 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..

గత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల రాష్ట్రంగా మాకు అప్పగించడం జరిగిందని, ఉన్న అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ భూమిని సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగిందని, ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రుణమాఫీ కాని వారి రుణాలను మాఫీ చేస్తామని, గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామని, మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో మహిళా సంఘాల ద్వారా అద్దె బస్సులను ఆర్టీసీలోకి తీసుకుంటున్నామని, నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తున్నామని, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును, 500 రూపాయలకే సిలిండర్ ను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి, ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రజా సేవకై నిత్యం ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటున్నానని, సమస్యలు ఉన్నవారు నేరుగా నన్ను కలవవచ్చని, ఫోన్ కాల్ ద్వారా, ఎస్ఎంఎస్ ద్వారా సమస్యలను తెలియజేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చాట్ల భాస్కర్, మండల నాయకులు కడారి తిరుపతి, అమిరిశెట్టి మల్లారెడ్డి, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, చెట్ల కిషన్, తడగొండ తిరుపతి, ధనాల సురేష్, లచ్చగౌడ్, సుధీర్, పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాంరెడ్డి, సత్తిరెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్, పెద్ద సత్యం, మల్లేశం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేయాలి

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**


విద్యుత్ శాఖలోని నాలుగు డిస్కంలలో కలిపి సుమారు 23 వేల మంది ఆర్టిజన్లు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 అధ్యక్షుడు కరణం ప్రమోద్ కుమార్ అన్నారు. జీటీఎస్ కాలనీలోని టీజీఎస్పీడీసీఎల్ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ చాలా మంది ఆర్టిజన్లు 42 సంవత్సరాల వయసు దాటిన వారు కూడా ఇంకా ప్రమోషన్ లేకుండాఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థలు కార్మికుల కష్టాలను సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఆర్టిజన్లను ఎటువంటి స్క్రీనింగ్ లేకుండా రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఎల్ఎంలను సబ్ ఇంజనీర్లుగా రూల్ 14ఏ ప్రకారం కన్వర్షన్ చేయాలని అన్నారు. విద్యుత్ సంస్థల్లో కార్మికుల కొరత ఉన్నదని మీటర్ రీడిరగ్ కార్మికులను నెలలో పది రోజులు మాత్రమే వినియోగించుకుంటున్నారని వారికి పూర్తి స్థాయి విధులు కల్పించి ఆదుకునే విధంగా యూనియన్ కృషి డిస్కంలతో చర్చిస్తుందని అన్నారు. అద్యే విధంగా సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

# ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమేంటి

మొదటి పేజీ తరువాయి

పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు. తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్‌కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా..? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి అని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి, తన్వి యాదవ్‌లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు. రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది. రేవతి, తన్వియాదవ్‌లకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? అని కేటీఆర్ నిలదీశారు.

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. రూ. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్‌పూర్‌లో రేవంత్ రెడ్డి చెప్పిండు. రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణలో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు

### అత్యాచార బాధితుల తల్లిదండ్రులకు సుప్రీంకోర్టు అనుమతి

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీబీఐని ఆదేశించాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. దీనిపై దర్యాప్తు చేయించాలని కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్లకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సీజేఐ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ దశలో తిరిగి దర్యాప్తు జరపాల్సిందిగా సీబీఐని ఆదేశించలేమని పేర్కొంది. బాధితురాలి కుటుంబ సభ్యుల తరఫున సీనియర్ అడ్వకేట్ కరుణ నుండి హాజరుకాగా, సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. మెడికో హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు జనవరి 20న సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే మరికొందరి పాత్రను నిర్ధారించేందుకు సీబీఐ మరింత లోతైన దర్యాప్తు జరపాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈమేరకు సీబీఐను ఆదేశించాల్సిందిగా వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సీబీఐ తరఫు న్యాయవాది వాదన విన్న అనంతరం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించడం సముచితమని సుప్రీం ధర్మాసనం



భావించింది. కాగా, హత్యాచార బాధితురాలి న్యాయం జరగాలని కోరుతూ ఈనెల మొదట్లో రెండు ర్యాలీలు కోల్‌కతాలో జరిగాయి. హత్యాచార ఘటన జరిగిన ఏడు నెలలైన సందర్భంగా ఈ ఘటనను ఖండిస్తూ పౌర సమాజాలు ర్యాలీలు చేపట్టారు. మార్చి 1న విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు వాహనం ఢీకొనడంతో జాదవ్‌పూర్ క్యాంపస్ స్టూడెంట్ గాయపడిన ఘటనపై కూడా వీరు నిరసన తెలిపారు. ఆర్జీ కర్ మెడికో హత్యాచార ఘటనలో నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంజీవ్ రాయ్‌కు జీవితాంతం జైలులోనే ఉండాలని సీల్దా కోర్టు శిక్ష విధించగా, ఈ నేరంలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మరో ముగ్గురి ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్టు చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఈ కేసుపై కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆ తర్వాత కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు.

## ఎడిటోరియల్

# ముదురుతున్న భాషా విధానం

దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను ఇందులోకి లాగారు. భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్‌ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది. నియోజక వర్గాల పుర్విభజనతో పాటుగా త్రిభాషా విధానంపై తమిళనాడులో గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ త్రిభాషా విధానంపై చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. పిఠాపురంలో శుక్రవారం జరిగిన పార్టీ ఆవిర్భావసభలో పవ న్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందీని కేంద్రం రాష్ట్రం పై బలవంతంగా రుద్దుతోందంటూ వ్యతిరేకించడాన్ని తప్పుబట్టారు. దక్షిణాదిపై కేంద్రం హిందీని బలవంతంగారుద్దుతున్నారని మాట్లాడుతున్న ప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే కూడా ఘాటుగా స్పందించింది.భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని పార్టీ అధికార ప్రతినిధి సయీద్ హాఫీజుల్లా అన్నారు. వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలను నేర్చుకోవడాన్ని తాము ఎన్నడూ అడ్డుకోలేదన్నా రు. ఆసక్తి ఉన్న వాళ్లు నేర్చుకోవడం కోసం ఇప్పటికే తమ రాష్ట్రంలో హిం దీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామన్న ఆయన అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై హిందీ భాషను రుద్దడాన్నే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.కాగా 1938 నుంచే తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా అమలు చేసుకున్నామని మరో సీనియర్ నేత ఎళంగోవన్ అన్నారు.1968లో బిల్లు ఆమోదం పొందినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరని, తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ండొచ్చంటూ కాస్త ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను సమర్థించే వారు, వ్యతిరేకించేవారు చేసే ప్రకటనలతో ఈ వివాదం మరిం త ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.అయితే స్టాలిన్ ప్రభుత్వం ఈ వివాదాన్ని మరింత రాజేసేలాగే కనిపిస్తోంది. బడ్జెట్ ప్రసంగం పాఠంపై రూపీ స్థానంలో తమిళ గుర్తును ఉం చడం తాజా మలుపు. ఈ చర్య ద్వారా స్టాలిన్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ నేతలను మరింత రెచ్చగొట్టినట్లయింది. మరోవైపు నియోజక వర్గా ల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయం పై ఈ నెల 22న ఏర్పాటు చేసిన సదస్సుకు దక్షిణాదిలోని దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే తెంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది.తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి అయిన డీఎంకే ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తాము తప్పక హాజరవుతామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రకటించారు. అన్నిటికి మించి ఒడిశాలో దాదాపు పాతికేళ్ల పాటు అధికారంలో కొనసాగిన, ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ కూడా ఈ సమావేశానికి హాజరవుతుండడం విశేషం. ఈ సమావేశం ద్వారా స్టాలిన్ మరోసారి ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో పాటు హిందీ వ్యతిరేక ఆందోళనలతో కలిపి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం దీనిపై తన వైఖరిని స్పష్ట చేయకపోవడం గమనార్హం. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా ఉండడమే అందుకు కారణంగా భావించవచ్చు. ఇంత గొడవ జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ నేతలు సన్నాయి నొక్కులతో సరిపెడుతున్నారే తప్ప ఈ రెండు ప్రధాన అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వెనుక బీజేపీపెద్దలకు అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మాదిరిగా తమిళనాడులో కూడా ఏదైనా రహస్య అజెండా ఉందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రంపై పోరాటానికి తమిళ పార్టీలు ఎల్లప్పుడు ముందే ఉంటాయి. ముఖ్యంగా భాష విషయంలో అసలే వెనకడుగు వేయకపోగా.. హిందీ భాషను 1968 తమిళనాడులో ప్రవేశ పెట్టాలనుకుంటే అప్పుడు ఓ యుద్ధమే జరిగింది. తాజాగా కేంద్రం త్రి భాషా విధానాన్ని వ్యతిరేస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా సమానికి సై అంటున్నారు. కానీ తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై మాత్రం.. హిందీ ఎందుకు కావాలో తెలుపుతూ సుందర్ పిచాయ్‌కి చెందిన ఓ వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు. పాఠశాలలో తాను హిందీని ఎలా నేర్చుకున్నానో అందులో ఆయన చెప్పుకొచ్చారు. తన ఎదుగుదలకు హిందీ కూడా ఓ కారణమని ఆ వీడియోలో చెప్పకనే చెప్పారు. టెక్ దిగ్గజం మూడు భాషలు నేర్చుకోగలిగితే, అదే అవకాశం రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నామలై అన్నారు. మంత్రుల పిల్లలు, మనవరాళ్ళు పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవడానికి అనుమతిస్తూ.. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు మాత్రం రెండు భాషలు మాత్రమే నేర్చుకోవాలని బలవంతం చేయడం దారుణమని అన్నామలై ఆరోపించారు.పార్టీని స్థాపించి డీఎంకేను పదేపదే వ్యతిరేకిస్తున్న నటుడు విజయ్ పార్టీ సహా.. తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం డిఎంకే చిరకాల ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే కూడా డీఎంకే వాదనను బలపరుస్తోంది. తమిళులపై ఉచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్లమెంటులో మోషన్ కూడా డీఎంకే దాఖలు చేయడంతో తమిళనాడు మొత్తం ఇపుడు ఇదే అంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తుంది. బీజేపీ మాత్రం ఇప్పటికి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రయత్నం చేయకపోవడంతో ఈ వివాదం ఎక్కడదాకా వెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు !



ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషాఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచ ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.



# లోకల్ బాడీ ఎన్నికల కోసం కమలం ప్లాన్

భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. త్వరలో జరిగే ఈ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కానుంది. మొన్న జరిగిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడంతో రెట్టింపు ఉత్సహంతో ముందుకు సాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధిస్తే వచ్చే సాధారణ ఎన్నికల వరకు పార్టీ మరింత బలోపేతమవుతుందని అధిష్టానం భావిస్తుంది. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత ఫోకస్ పెట్టి భారీ విజయాలు సాధించాలని ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే ఇప్పటి నుంచే వివిధ సమావేశాలతో పార్టీ నేతలు బిజీ బిజీ అవుతున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ ప్రతి ఎన్నికల్లో.. ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచుకుంటు వస్తుంది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు గెలవకున్నా.. ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ఇటు టీచర్స్ తో పాటు పట్టభద్రుల ఎన్నికల్లో భారీ విజయం సాధించింది.

ఉత్తర తెలంగాణపై ప్రభావం ఉండే ఈ ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో.. పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. ఇదే ఉత్సాహంతో.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని.. అధిష్టానం ప్లాన్ చేస్తుంది. రిజర్వేషన్ తో సంబంధం లేకుండా.. ప్రతిచోట పార్టీని బలోపేతం చేసి.. విజయం సాధించే విధంగా క్యాడర్ ను సమాయత్తం చేస్తుంది. అందులో భాగంగానే.. ప్రతి మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు.. బాధ్యతలు అప్పగిస్తున్నారు. అయితే.. అవసరం ఉన్న చోట? చేరికలను ప్రోత్సహించాలని నేతలు చెబుతున్నారు. ఇప్పటికే.. గ్రామ స్థాయిలో.. పార్టీ బలహీనంగా ఉంది. ఆలాంటి ప్రాంతాల్లో.. ఇతర పార్టీలకు చెందిన నేతలను చెర్పించుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత పట్టు సాధించాలని వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. అదే విధంగా స్థానిక సమస్యలను ఫోకస్ పెట్టి.. ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.. కేంద్ర మంత్రి బండి సంజయ్ తరుచూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు.ఇప్పటి నుంచే బీజేపీ కీలక నేతలు బూత్ వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి బూతులో 51 శాతం ఓట్లు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల గురించి ఆలోచించకుండా.. రేపే ఎన్నికలు ఉన్నట్లు పని చేయాలని క్యాడర్ కి నేతలు పిలుపునిస్తున్నారు.. అదే విధంగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన నేత వారంలో ఒక్కసారి.. కార్యకర్తల సమావేశంలో పాల్గొనాలి. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఎక్కువ పర్యటనలు ఉండే విధంగా ప్లాన్ చేశారు. ముందుగా.. సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. గ్రామాల్లో బలమైన నేతలను గుర్తించే పనిలో ఉన్నారు. పార్టీ సింబల్ లేనప్పటికీ.. పార్టీ సానుభూతిపరులు అధికంగా గెలిచేందుకు పని చేయాలని కోరుతున్నారు. మొత్తానికి.. బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం అన్ని సిద్ధం చేసుకొని.. ప్రజా క్షేత్రంలోకి దిగేందుకు సై అంటుంది.

# అధ్వాన్నంగా మారుతున్న ఓఆర్ఆర్ నిర్వహణ



ఔటర్ రింగ్ రోడ్డు.. హైదరాబాద్ నగరానికి మణిహారం. నగరంలో ట్రాఫిక్ తగ్గించి, సాఫీగా వెళ్లేందుకు దీన్ని నిర్మించారు. గతంలో హెచ్ఎండీఏ పర్యవేక్షణలో ఉన్నప్పుడు బాగుండేది. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. ఫలితంగా నిత్యం వేలాదిమంది వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణం.. రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. స్పీండ్ కంట్రోల్, ఇతర సమాచారం తెలిపే డిజిటల్ సైన్ బోర్డులు పని చేయడం లేదు. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ లైన్లలో ఏ వాహనాలు వెళ్లాలో తెలియక.. ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా సంబంధింత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.హైదరాబాద్ మహానగరం చుట్టూ.. 158 కిలో మీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. దీని పర్యవేక్షణ బాధ్యత గతంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉండేది. ఆ తర్వాత ప్రైవేటు సంస్థకు 30 ఏళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం లీజుకిచ్చింది. దీనిపై ప్రస్తుతం నిత్యం ఒకటిన్నర లక్షల వాహనాలు ప్రయాణిస్తున్నాయి. నెలకు దాదాపు రూ.70 కోట్ల వరకు టోల్ వసూలవుతోంది. అయినా నిర్వహణ సక్రమంగా లేదనే విమర్శలు ఉన్నాయి.8 వరుసలతో ఈ రోడ్డు ఉండగా.. మధ్య నుంచి తొలి 2 వరుసల్లో 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు వెళ్లాలి. తర్వాత రెండు లైన్లలో 80 కిలోమీటర్ల వరకే వేగ పరిమితి ఉంది. ఈ సమాచారాన్ని వాహనదారులకు తెలిసేలా గతంలో రోడ్డు మధ్యలో సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే.. వచ్చే ఇంటర్‌ఛేంజ్ పేరు, ఎక్కడ దిగితే ఎటువైపు వెళ్లొచ్చు వంటి సమాచారం ఇందులో పొందుపర్చారు. రాత్రి సమయంలో కనిపించేలా ఫ్లడ్‌లైట్లు అందుబాటులోకి తెచ్చారు. స్పీడ్ కంట్రోల్ కోసం పోలీసుల ఆధ్వర్యంలో పహారా ఉంది. కానీ.. చాలా ప్రాంతాల్లో సైన్ బోర్డులు పనిచేయడం లేదు. భారీ వాహనాలు తొలి రెండు లైన్లలోకి వచ్చేస్తున్నాయి. ఫలితంగా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్పీడ్ గన్ల వ్యవస్థ నామ మాత్రంగానే ఉంది. ఎక్కడపడితే అక్కడ రోడ్డుపక్కన భారీ వాహనాలు నిలిపేస్తున్నారు. ఈ కారణంగా వెనుక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు.. దగ్గరకు వచ్చే వరకు అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

లైన్లతో ఈ రింగ్ రోడ్డు నిర్మించినా.. వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. అప్పుడప్పుడు ఫాస్టాగ్ పనిచేయక టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు నిలిచిపోతున్నాయి. 3 సెకన్లలోపే స్కానింగ్ ప్రక్రియ పూర్తి కావడం లేదు. దీంతో వెనక వచ్చే వాహనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా దీని నిర్వహణపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలని వాహనదారులు కోరుతున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉన్నప్పుడే నిర్వహణ బాగుండేదని చెబుతున్నారు.




# గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపు

## ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్ పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను అయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం. ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం.అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్‌ని నిర్బంధించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని.. ఈ అంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్ కార్డు హోల్డర్స్ కి ఉందని.. ఇండియన్ ఎంబసీ అధికారులు అంటున్నారు. అమెరికా అధికారుల బెదిరింపులకు భయపడొద్దని.. గ్రీన్ కార్డులు ఎయిర్పోర్టులో సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు.

18.03.2025 మంగళవారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# వేసవిలో తాగు, సాగు నీరు, విద్యుతు ఇబ్బందులు లేకుండా చూడాలి

**మంత్రి కోమటిరెడ్డి**

**నల్గొండ, ప్రభాతసూర్యుడు:**



ఈ వేసవి లో నల్గొండ జిల్లాలో సాగు, తాగునీరూ ,విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదునుండే ఏర్పాట్లు చేసుకోవాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కాగా వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు ,ఏఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకు రాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి సమ్మతించారు.నెలలోపు ఈ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో సనారకం ధాన్యాన్ని ప్రోత్సహించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు ,తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు , అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, గ్రామాలలో ఎలాంటి కోతలు ఉండవద్దని, ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. జిల్లాలో అధికారులు అందరూ రాత్రి, పగలు కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం దాన్యం సేకరణ బాగా చేశారని అదే విధంగా రబిలో సైతం చేయాలని చెప్పారు.వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, ,15 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన ,మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపన, అలాగే ఇతర ముఖ్యమైన కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డిఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు..సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ ,ఎస్ఎల్బీసీ హై లెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్తు, తదితర అంశాలపై వివరాలను మంత్రికి తెలియజేశారు.

# టీయూడబ్ల్యూజే ను విమర్శిస్తే ఖబడ్దార్

- జర్నలిస్టులు అనుభవిస్తున్న ప్రతి సంక్షేమం టియుడబ్ల్యూజే కృషి ఫలితమే
- `కరీంనగర్ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి
- `టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

**కరీంనగర్,ప్రభాతసూర్యుడు:**




నిరంతరం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టియుడబ్ల్యూజె ను విమర్శిస్తే సహించేది లేదని టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. టి యు డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా శాఖ విస్తృత సాయి కార్యవర్గ సమావేశం స్థానిక ఎస్ ఆర్ ఆర్ బ్యాంకేట్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి రామనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ 70 సంవత్సరాల్లో అనేక విజయాలు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే దేనని అన్నారు. అనేక అసంఘటిత శక్తులు యూనియన్ విచ్ఛిన్నం చేయాలని చూసిన కొట్లాడి గెలిచిన సంఘం మనది అన్నారు. సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి అత్యధిక జర్నలిస్టుల సభ్యత్వం కలిగిన సంఘంపై ఉసిగొలిపిన కొట్లాడి నిలబడిన చరిత్ర టీయూడబ్ల్యూజేకు దక్కిందన్నారు. ఈరోజు ప్రతి జర్నలిస్టు పొందుతున్న సంక్షేమం టియుడబ్ల్యూజే కృషి ఫలితమేనని అన్నారు. అనేక ప్రత్యర్థి యూనియన్లు అసత్య ఆరోపణలతో జర్నలిస్టులను తప్పిదారి పట్టిస్తూ కోర్టులను సంప్రదించిన టి యు డబ్ల్యూ జె యూనియన్ నిబద్ధతను చూసి ప్రత్యర్థి సంఘాలకు కోర్టు లు మొట్టికాయలు వేసిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నాటికి నేటికీ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యూనియన్ ఏదన్నా ఉందంటే అది టీ యు డబ్ల్యూ జెనన్నారు. కరీంనగర్ పట్టణ జర్నలిస్టుల నివేషణ స్థలాల సమస్య జటిలం అయ్యేందుకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. జర్నలిస్టులకు సరైన ప్రొసిడిరగ్ ఇవ్వకుండా జర్నలిస్టుల మధ్య అవరోధం సృష్టించారన్నారు. అయినా జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. నివేషణ స్థలాల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర కమిటీ అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. టి యు డబ్ల్యూ జె నుండి బహిష్కృత నేత పైశాచిక ఆనందంతో కేసులు వేస్తూ ఆనందిస్తున్నాడన్నారు. వేసిన కేసులు కోర్టులో వీగిపోయి ఆయనకు పరాభవం తప్పదన్నారు. మూడు దశాబ్దాల పాటు యూనియన్ తో ప్రయోజనం పొంది సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి వేలివేయబడ్డ నాయకుడు నేడు జర్నలిస్టులను తప్పుదోవ పట్టించడం పట్ల కరీంనగర్ జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని అడ్డుకోవాలని అన్నారు. జిల్లా జిల్లా నాయకత్వం జర్నలిస్టులతో సమన్వయంతో ఉంటూ రాష్ట్ర కమిటీ చేసే కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తో చర్చలు జరిపామని ఆయన సానుకూలంగా స్పందించారని అతి త్వరలో మనం కోరుకునే విధంగానే రిజల్ట్ వస్తుందన్నారు. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్ ను సైతం పునరుద్ధరించాలన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రిడేషన్ జీవో అస్తవ్యస్తంగా ఉండడంతో నూతన జీవో జారీ చేయాలని కోర్టు తీర్పు నివ్వడంతో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఇచ్చిన నివేదిక మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందుతుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మండల స్థాయి రిపోర్టర్లకు సైతం అక్రిడిటేషన్లను అందించిన ఘనత టి యు డబ్ల్యూ జే కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్,.. కరీంనగర్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఊరేడి రవీందర్ ఐజేయూ సభ్యుడు జానంపేట మారుతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇమామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు బల్మూరు విజయ్ రావు, మహేంద్ర చారి, కోశాధికారి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, శైలేందర్ రెడ్డి ఎండి సుకుర్, భరణి కుమార్ సంయుక్త కార్యదర్శులు సిర్ర తిరుపతి కొండల్ రెడ్డి పొలు సంపత్ దాడి సంపత్ లతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ

మొదటిపేజీ తరువాయి

200 యూనిట్ల వరకు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. నంబూరులో వీవీఐటీయూ విద్యాసంస్థకు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ ఆమోదం తెలిపింది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. పలు సంస్థలకు భూకేటాయింపులకు కూడా నేటి కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది.

అటు, ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా సమర్పించిన నివేదికకు కూడా కేబినెట్ ఆమోదించింది. రాష్ట్రాన్ని యూనిట్ గా వర్గీకరణ చేయాలని నివేదిక కమిషన్ ఇవ్వగా, జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవాలని నిర్ణయించారు. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి జాతీయ ఎస్సీ కమిషన్ కు పంపాలని నిర్ణయించారు. బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్టీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయించారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చుతూ నేటి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. పెనమలూరులోని తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.

# కరీంనగర్ జిల్లాకు నీటి సమస్య ముప్పు

**ఎడారిగా మారనున్న ఎల్ఎండీ?**

**కరీంనగర్, ప్రభాతసూర్యుడు:**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీటి సమస్య ముప్పు ముంచుకొస్తుంది. జలాశయాల్లో శరవేగంగా నీటి మట్టాలు ఘననీయంగా పడిపోతున్నాయి. ఎండవేడి వడగాడ్పులతో పంట నహపొలాలు తడారి ఎండిపోతున్నాయి. సాగు నీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని రైతులతోపాటు రాజకీయ పార్టీలు ఆందోళన బాట పట్టాయి. దీంతో పంటలను కాపాడేందుకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా నీటి విడుదల చేస్తున్నారు. భారీగా నీటిని కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తుండడంతో జలాశయాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నెలాఖరు వరకు సాగునీరు ఇవ్వాలని సర్కారు నిర్ణయించడంతో ప్రస్తుతం ఉన్న నీళ్ళు వారం పదిరోజుల్లో ఖాళీ అయ్యే పరిస్థితులు కనిపిస్తుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.కరీంనగర్ సమీపంలోని లోయర్ మానేర్ డ్యామ్ నీటి నిలువ సామర్థ్యం 24 టిఎంసీలు కాగా ప్రస్తుతం 9 టిఎంసి నీళ్ళు మాత్రమే ఉన్నాయి. రోజుకు అర టిఎంసి 6 వేల క్యూసెక్కుల నీటిని కాకతీయ కెనాల్ ద్వారా రైతులకు సాగు నీరు అందిస్తున్నారు. ఎల్ఎండికి ఎగువన ఉన్న మిడ్ మానేర్ నుంచి 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఎల్ఎండి నుంచి ఆరు వేల క్యూసెక్కుల నీటిని సాగు నీరుగా కాకతీయ కాలువకు విడుదల చేస్తుండగా 300 క్యూసెక్కుల నీళ్ళు మిషన్ భగీరథతోపాటు ఎండ వేడికి ఆవిరైపోతున్నాయి. ఇదే మాదిరిగా సాగునీరు ఇస్తే నాలుగు రోజులకు ఒక టిఎంసి చొప్పున ఈ నెలాఖరు వరకు 4 టిఎంసిల నీళ్ళు ఖాళీ అయి ఎల్ఎండి లో నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరనుంది. కరీంనగర్ సిద్దిపేట జిల్లా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ మొదటి వారంలోనే డెడ్ స్టోరేజ్ నుంచి త్రాగునీరు తీసుకునే పరిస్థితి ఉంటే? మే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన వ్యక్తం అవుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న మిడ్ మానేర్ శ్రీ రాజ రాజేశ్వర జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం 27 టిఎంసిలు. ప్రస్తుతం 12.5 టీఎంసీల నీళ్ళు ఉన్నాయి. మిడ్ మానేర్ కు ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా 660 క్యూసెక్కుల నీరు వస్తుండగా మిడ్ మానేర్ నుంచి 2500 క్యూసెక్కుల నీటిని దిగువన ఎల్ఎండి కి మరో 650 క్యూసెక్కుల నీటిని రైట్ మేయిన్ కెనాల్ కు విడుదల చేస్తున్నారు. మరో 220 క్యూసెక్కుల నీళ్ళు ఆవిరైపోతున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.ఇదే మాదిరిగా ఎండలు ముదిరి నీటిని విడుదల చేస్తే మార్చి మాసాంతం వరకు మిడ్ మానేర్ లో సైతం భారీగా నీళ్ళు తగ్గనున్నాయి.

ఇప్పటికే మిడ్ మానేర్ పై ఆధారం పడ్డ వేములవాడ సిరిసిల్ల మానకొండూర్ నియోజకవర్గాల్లో సాగునీరు అందక వేలాది ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిరది.ఉమ్మడి జిల్లాకు జీవనాదారంగా ఉన్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సైతం నీటిమట్టం గణనీయంగా తగ్గింది. 20 టిఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 10 టిఎంసిల నీళ్ళు ఉన్నాయి. హైదరాబాద్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో త్రాగునీటి అవసరాలకు ఆ నీళ్లు సరిపోయే అవకాశం ఉంది. వాటిని పొదుపుగా వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం ఎల్ఎండీ, మిడ్ మానేర్ లో ఘననీయంగా నీటిమట్టం పడిపోతుండడంతో ఎల్లంపల్లి నీటిని ఎత్తిపోసి సాగునీరు దేవుడెరుగు కనీసం త్రాగునీటి తిప్పల రాకుండా చూడాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. ముంచుకొస్తున్న మంచినీటి ముప్పును గమనించి అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయింది. మేడిగడ్డ బ్యారేజ్ కి పగుళ్లు రావటంతో? కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టింది మరమ్మత్తు పనులు ముందుకు సాగక కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్, అన్నారం సరస్వతి బ్యారేజ్, సుందిళ్ళ వద్ద పార్వతి బ్యారేజీలు నీళ్లు నిలువ చేయకుండా మొత్తం ఖాళీ చేసి గోదావరిని ఏడారిగా మార్చారు. ఇప్పట్లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు.



## బెట్టింగ్ యాప్స్
# వ్యతిరేక ప్రచారంలో సజ్జనార్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్ హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న హర్షసాయి వీడియోను పోస్టు చేస్తూ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న కారణంగా యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు అయింది. సైబరాబాద్ పోలీసులు... హర్షసాయిపై కేసు నమోదు చేశారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ద్వారా వెల్లడిరచారు. యూట్యూబర్ హర్షసాయి బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. తాను ప్రమోట్ చేయకపోతే వేరేవాళ్లు చేస్తారని, ఎందుకు ఆ డబ్బు పోగొట్టుకోవడం...ఆ డబ్బును పేద ప్రజలకు పంచుతున్నానని హర్షసాయి ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ వీడియోను పోస్టు చేసిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. హర్షసాయిపై మండిపడ్డారు.బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్... యువత బెట్టింగ్ల బారిన పడకుండా ఉండాలని సూచిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమాదకరమని, ఈ యాప్స్ ను ప్రమోట్ చేస్తు?న్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా చసే నో టూ బెట్టింగ్ యాప్స్ క్యాంపెయిన్ స్టార్ చేశారు. ఎంతో మంది అమాయకులు బెట్టింగ్ భూతం వలలో చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకున్నారని సజ్జనార్ గుర్తుచేశారు. తాను ఎవరిపై వ్యక్తిగతంగా పోరాటం చేయడం లేదన్నారు.యాప్ లతో ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేసి కోట్లలో సంపాదించి.. వేలల్లో పంచుతూ సంఘసేవ చేస్తున్నట్లు పోజులు కొడుతున్న ఇలాంటి వాళ్లనా మీరు ఫాలో అవుతుంది. వీరి స్వార్థం వల్లే బెట్టింగ్ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. భారత ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తోంది. అసలు ఏం ఉద్ధరించారు వీళ్లు. ఏమైనా దేశ సేవ చేస్తున్నారా? సమజాహితం కోసం ఏమైనా మంచి పనులు చేస్తున్నారా? ఇప్పటికైనా ఇలాంటి సైబర్ టెర్రరిస్టులను అన్ ఫాలో కొట్టండి. వారి అకౌంట్ లను రిపోర్ట్ చేయండి. ఎవరైనా బెట్టింగ్ యాప్ ల వల్ల నష్టపోతే సమీపంలోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి'' అని సజ్జనార్ ట్వీట్ చేశారు.''యూట్యూబర్ హర్షసాయిపై కేసు సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేను కొంత మంది వ్యక్తుల ను మాత్రమే వ్యతిరేకించడం లేదు. బెట్టింగ్ యాప్లను ప్రోత్సహిస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల వ్యవస్థతో పోరాడుతున్నాను. వారికి లక్షలాది మంది అనుచరులు ఉన్నా లేదా కొన్ని వేల మంది ఉన్నా, ఈ విధ్వంసక ప్లాట్ ఫామ్లను ప్రమోట్ చేసే ఎవరైనా ప్రజలను తప్పుదారి పట్టించడమే కాకుండా వారి జీవితాలను నాశనం చేస్తున్నారు.వీటి వల్ల నిజమైన ప్రమాదం ఆర్థిక నష్టానికి మించి ఉంది. ఇది మన దేశ భవిష్యత్తును క్రమంగా క్షీణింపజేస్తోంది. భారతీయ ప్రతిభ ప్రపంచ సంస్థలకు నాయకత్వం వహిస్తుండగా, చాలా మంది యువ జీవితాలు వారి సొంత దేశస్థుల చేతుల్లో చిక్కుకుపోయి పట్టాలు తప్పుతున్నాయి. ఈ యాప్లు కేవలం వ్యక్తిగత ప్రమాదం కాదు, అవి సామాజిక, ఆర్థిక ముప్పు, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయి. ఇక ఆలస్యం కాకముందే, అవి కలిగించే నష్టాన్ని గుర్తించండి''` వీసీ సజ్జనార్



# ప్రజలకు పులుల టెన్షన్

**వరంగల్ , ప్రభాతసూర్యుడు:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు పులుల టెన్షన్ పట్టుకుంది. అటవీ ప్రాంతంలోని గ్రామాల శివార్లలో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు కనిపించడం, అడపాదడపా మూగ జీవాలపై అటాక్ చేస్తుండటంతో అక్కడి ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రెండు పులుల సంచారం జనాలను కలవరానికి గురిచేస్తోంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఏజెన్సీ ప్రాంతంలో ఆడ పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలోని అన్నారం క్రాస్ బీరసాగర్ పోచమ్మ ఆలయం వద్ద రెండు రోజుల కిందట కొంతమంది వాహనదారులు పులిని చూసినట్టు చెబుతున్నారు. అటుగా వచ్చిన పులిని గమనించి, గ్రామస్థులకు సమాచారం చేరవేయగా.. ఆ విషయం కాస్త వైరల్ అయ్యింది.గ్రామస్థులు సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకుని, గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. పులి జాడను కనుగొనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యంగా పులి పాద ముద్రలను గుర్తించారు. మహదేవపూర్ అటవీ ప్రాంతంలో సంచరిస్తుంది ఆడ పులిగా భావిస్తున్నారు. పులిని గుర్తించేందుకు అటవీ ప్రాంతంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తరచూ పులి కదలికలతో మహదేవపూర్ మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఓ వైపు మహదేవపూర్ ఏజెన్సీ ఏరియాలో ఆడపులి సంచరిస్తుండగా.. భూపాలపల్లి, కాటారం మండలాల్లో మగపులి తిరుగుతుండటంతో జనాలు భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం పులి కదలికలను గుర్తించిన కొందరు స్థానికులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేయడంతో వెంటనే జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్లు కాటారం, భూపాలపల్లి మండలాల్లో పర్యటించారు. అక్కడున్న పులి అడుగులను గుర్తించి, దానిని మగపులి గా భావిస్తున్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో సంచరించేది ఒకటే పులి అని భావించారు. కానీ అక్కడున్న అడుగులు, ఇక్కడున్న అడుగులకు సరిపోలకపోవడంతో రెండు పులులు సంచరిస్తున్నట్టుగా నిర్ధారణకు వచ్చారు. కాటారం మండలంలో పులి అడుగులు గుర్తించి, అది మగపులిగా తేల్చారు. ఆ పులి కాటారం మండలం మేడిపల్లి, కొత్తపల్లి మీదుగా భూపాలపల్లి మండలం రాంపూర్, కమలాపూర్ గ్రామ శివార్లలో సంచరిస్తుండటంతో.. అటు గ్రామస్థులతో పాటు ఆఫీసర్లు కూడా అలర్ట్ అయ్యారు.జిల్లాలో రెండు వైపులా రెండు పులులు సంచరిస్తుండటంతో కాటారం, మహదేవపూర్ మండలాల్లో టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. జనాలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కనీసం పశువులను మేతకు తీసుకెళ్లాలన్నా భయాందోళన చెందుతున్నారు. పులుల సంచారం నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సమీప గ్రామాల ప్రజలను అలర్ట్ చేసే పనిలో పడ్డారు. అటవీ ప్రాంతాల్లోకి పశువుల కాపరులు ఎవరూ వెళ్లొద్దని సూచిస్తున్నారు.పంట పొలాల వద్ద కరెంట్ తీగలు, ఉచ్చులు పెట్టొద్దని, ఒకవేళ ఎవరైనా పులులను హాని కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ ఎవరికైనా పులి ఎదురైతే దాని కళ్లలోకి నేరుగా చూడొద్దని, వెనక్కి తిరగకుండా వెనక్కి నడవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పరుగెత్తకూడదని, పెద్ద శబ్దం చేస్తూ ఉండాలని సూచించారు. ఎవరికైనా పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు.

# ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి : ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజ నర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

# ఇక తెలంగాణలో కూటమి ఎంట్రీ



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

జయకేతనం పేరిట పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సమావేశంలో పవన్ కల్యాణ్ చాలా విషయాలపై స్పందించారు. ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇస్తూనే పార్టీ భవిష్యత్ కార్యచరణపై స్పష్టమైన సంకేతాలు పంపారు. రేపటి భవిష్యత్‌లో తెలంగాణ, తమిళనాడులో పోటీ ఖాయమనేలా పవన్ ప్రసంగం సాగింది. తెలంగాణలోకి ఎంట్రీ అవ్వడానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ ప్రయత్నాలు ఫలించేలా గతేడాది ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది. ఈ మధ్య ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అనూహ్యంగా పుంజుకుంది. ఇప్పుడు తన ఫోకస్ లోకల్‌బాడీ ఎన్నికలపై పెట్టింది. ఈ టైంలో పవన్ కల్యాణ? చేసిన ప్రసంగం ఆసక్తి? రేపిస్తోంది. జనసేనాని తన ప్రసంగాన్ని తెలంగాణ ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య చెప్పిన పంక్తులతో ప్రారంభించారు. "రుద్రవీణ వాయిస్తా....అగ్నిధార కురిపిస్తా... తిరుగుబాటు జెండా ఎగురేస్తా... దుష్టపాలన నుంచి విముక్తి కలిగిస్తా" అనేదే జనసేనకు బలమని చెప్పుకొచ్చారు. జనసేన పుట్టింది తెలంగాణలోనేని గుర్తు చేశారు. గద్దర్ గురించి ప్రస్తావించారు. గతంలో ఎంఐఎం చేసిన కామెంట్స్‌ను తప్పు పట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడి సభపైకి పిలిచి సన్మానం చేశారు. తెలంగాణ తనకు పునర్జన్మ ఇచ్చిందని జనసేనాని చెప్పుకొచ్చారు. ప్రజారాజ్యం టైంలో విద్యుత్ షాక్ తగిలితే కొండగట్టు ఆంజనేయస్వామి దయతో బతికానంటూ గుర్తు చేశారు. చాలా అంశాల్లో తెలంగాణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తున్నారు. దీంతో తెలంగాణలో పార్టీ విస్తరణ ఖాయమేనంటూ సంకేతాలు ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో అనుసరించిన ఫార్ములా తెలంగాణలో కూడా కూటమి అనుసరించనుందని ఎప్పటి నుంచో పుకార్లు వస్తున్నాయి. టీడీపీ సైలెంట్‌గా నాయకులను సిద్ధం చేస్తోంది. వివిధ పార్టీల్లో ఉన్న నాయకులతో సంప్రదింపులు జరుగుతున్నట్టు విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. బీజేపీ ఎలాగో ఇక్కడ స్ట్రాంగ్ అయ్యేందుకు రెడీ అవుతుంది. ఇప్పుడు జనసేన కూడా సిగ్నల్ ఇచ్చేశారు. దీంతో మరికొన్ని రోజుల్లో ఏపీలో విజయం సాధించిన కూటమిని తెలంగాణలో చూడబోతున్నామనే వాదన బలపడుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల నాటికే తెలంగాణలోకి ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవి చిన్న ఎన్నికలే అయినా పార్టీ బలోపేతానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే ఆ ఎన్నికల్లో పోటీ చేయాలని బీజేపీ, టీడీపీ, జనసేన భావిస్తున్నట్టు సమాచారం. దీని బట్టి చూస్తే తెలంగాణలో మరి కొన్ని నెలల్లో పొలిటికల్ హీట్ పెరగనుందని అర్థమవుతోంది. కూటమి రాకను ముందే గ్రహించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శలు అందుకున్నాయి. ఆంధ్రా పాలకులు మళ్లీ తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తున్నారని తిప్పి కొట్టాలని సెంటిమెంట్‌ను రాజేస్తున్నాయి. ఈ మధ్య పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ చంద్రబాబుపై ఇలాంటి విమర్శలే చేశారు. రెండు రోజుల క్రితం కొత్తగా ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి కూడా ఇలాంటి కామెంట్స్ చేశారు.

# మ్యానిఫెస్టోను బైబిల్,భగవద్గీతతో సమానమని చెప్పి విస్మరించారు

**కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఎక్కడ..? : ఎమ్మెల్సీ కవిత**



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేక పోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయట పడిరది. కల్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కల్యాణమస్తు పథకం గురించి మేం అడిగిన ప్రశ్నకు ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని కౌన్సిల్ సాక్షిగా సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూన్నారు అని కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ఆడపిల్లలకు అండగా కేసీఆర్ నిలబడ్డారు. తల్లిదండ్రులకు అండగా పాప పుట్టినప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కేసీఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మహిళ వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలుస్తాడు. నిన్న అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల దురుసుగా మాట్లాడారు అది చీకటి రోజుగా భావిస్తున్నామని కవిత పేర్కొన్నారు.

# రాజాసింగ్ కామెంట్స్ ఎందుకు ఖండించడం లేదు

**రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా : చిట్‌చాట్‌లో కేటీఆర్**



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండిరచడం లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడిగారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేసిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఢల్లీికి పంపే మూటల లెక్కలు చెప్తున్నాడు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నాడు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలవదా? సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదు అని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా నా దగ్గర ఉన్నాయి. పదేళ్ళు అధికారంలోకి ఉన్న మాకు ఎవరు ఎంటో అన్నీ తెలుసు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# యువతీ అదృశ్యం



నాగోల్, - ప్రభాత సూర్యుడు:

నర్సుగా విధులు నిర్వహిస్తున్న యువతీ అదృశ్యం అయినా సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. బాధితురాలి తల్లి పిర్యాదు మేరకు నాగోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము గ్రామానికి చెందిన అరకంటి విజయ్ నాగమణి దంపతుల కూతురు అంకిత (20) నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని మమతా నగర్ కాలనిలో నివాసం ఉంటూ ఒక ప్రయివేటు ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తుంది. 16 వ తేదీన ఉదయం ఫోన్ లో మాట్లాడిందని, రోజు మాదిరిగానే నిన్న ఫోన్ చేస్తే కాల్ లిఫ్ట్ చేయలేదని, అలా ఎన్నిసార్లు కాల్ చేసిన లిఫ్ట్ చేయక పోవడంతో ఆందోళన చెందిన తల్లి తండ్రులు హుటాహుటిన హైదరాబాద్ వచ్చి తాను పనిచేస్తున్న ఆసుపత్రికి వెళ్లి వాకబు చేయగా విధులకు రాలేదని తెలిపారు. వెంటనే అమ్మాయి ఉంటున్న రూముకు వెళ్లగా సొంత ఊరికి వెళుతున్నాను అని చెప్పి వెళ్లిందని తోటి అమ్మాయి చెప్పినట్లు తెలిపారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలలో, బంధువులను విచారించగా అమ్మాయి ఆచూకీ లభించక పోవడంతో తల్లి నాగమణి సోమవారం నాగోల్ పోలీసులకు పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ శివ నాగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఘనంగా శ్రీ సారలమ్మ ప్రధాన పూజారి శ్రీకాక వెంకటేశ్వర్లు కుమారుడి వివాహం

**వివాహానికి హాజరైన బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు**

ఏటూరు నాగారం, ప్రభాత సూర్యుడు :

శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు ప్రథమ కుమారుడు. వివాహం ఘనంగా వైభవంగా జరిగింది. వివాహానికి ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ మరియు టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమారి లక్ష్మణ్ బాబు మరియు ఎటునాగారం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సేల వినయ్ మరియు దేవదాయ శాఖ అధికారులు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారులు వివాహానికి హాజరై ఆశీర్వదించడం జరిగింది. మరియు వివిధ ప్రాంతాల నుండి భారీగా వివాహానికి రావడం జరిగింది. కొండా గ్రామంలో శ్రీ గోవిందరాజుల నాగులమ్మ సారలమ్మ గద్దెల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది.





# మంత్రివర్యులు సీతక్కను విమర్శించే స్థాయి లక్ష్మణ్ బాబుకు లేదు

**ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు . చిటమట రఘు**

ఏటూరునాగారం, ప్రభాత సూర్యుడు:

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేసిన ఏటూరు నాగారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ములుగు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమారి లక్ష్మీనరసింహారావు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి. ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మీ దొర బుద్ధి వైఖరి మార్చుకోండి. ప్రజాసేత్రంలో ఉండి మాట్లాడండి పండగల పండగలకు వచ్చి మాట్లాడడం కాదు కేవలం ఏటూర్ నాగారం మండలంలో జరిగే అభివృద్ధి పనులు తెలుసుకో లక్ష్మణ్ బాబు బస్ డిపో ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపల మార్కెట్ రోడ్డు నిర్మాణం 50 లక్షలు డిగ్రీ కాలేజ్ రోడ్డు నిర్మాణం కోటి రూపాయలు ఆకుల వారి ఘనపురం బీటీ రోడ్డు నిర్మాణం మూడు కోట్లు పెద్ద వెంకటాపురం రోడ్డు రెండు కోట్లు బీటీ రోడ్డు పెద్ద వెంకటాపురం రాయబంధం రోడ్ కూ రెండు కోట్లకు నిధులు మంజూరు చేసింది. మరోసారి సీతక్క పై అనిచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు




# సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష

చిలుకూరు, ప్రభాత సూర్యుడు:

చిలుకూరు మండలం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమంలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీస్ అమలు చేయాలని, చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మండలంనుండి మేజర్ గ్రామ పంచాయతీలో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలు ప్రజా సమస్యలపై చిలుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, నాగటి రాములు, రైతు సంఘం మండల అధ్యక్షులు లింగయ్య, కిరణ్ ,గట్టు లింగయ్య, తురక నాగేశ్వరరావు ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# బేతవోలు జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

చిలుకూరు, ప్రభాత సూర్యుడు:

మండల కేంద్రంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో నూతనంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పాద సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులకు వారి యొక్క విద్యార్థులచే పాద సేవ కార్యక్రమం చేయించడం జరిగింది. తర్వాత పదవ తరగతి విద్యార్థుల గురించి వాళ్ల ఫ్యూచర్లో ఏ లక్ష్యాన్ని సాధించాలో ఉపాధ్యాయులందరూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.గురవయ్య మరియు ఉపాధ్యాయులు కవిత,శ్రీనివాస్, మరి కొందరు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద దరఖాస్తుదారులు

# ముమ్మరంగా కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ ల స్వీకరణ

అబ్దుల్లాపూర్ మెట్, ప్రభాత సూర్యుడు:

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ ల స్వీకరణ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ రుసుములో 25% రాయితీ స్కీమ్‌కు ప్లాట్ల యజమానులు నుండి విశేష స్పందన లభిస్తుంది. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో వచ్చిన దరఖాస్తు దారులకు, భూయజమానులకు ఎటువంటి సందేహాలున్నా ఎప్పటికప్పుడు అధికారులు సందేహాలను నివృత్తి చేస్తూ, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 2020 సంవత్సరంలో 1000 రూపాయల ఫీజుతో వచ్చిన 49,174 దరఖాస్తులకు గాని ఇప్పటివరకు 28,244 దరఖాస్తులను పూర్తి చేస్తినట్లు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ మేనేజర్ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ 31 కొనసాగే 25% రాయితీ స్కీమ్ ను ప్లాట్ల యజమానులందరు తప్పకుండా సద్వినియోగ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# ఆదివాసీ రిజర్వేషన్ అంతానికి బిజేపీ కుట్ర

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు.**

అదిలాబాద్-, ప్రభాత సూర్యుడు

ఆదివాసులు రాజ్యాంగబద్ధంగా అనుభవిస్తున్న రిజర్వేషన్ అభివృద్ధి చెందిన కులాలను పంచి బిజెపి బిజెపి కుట్ర చేస్తుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావు అన్నారు. ఇటీవల మహబూబాద్ ఎంపీ డీకే అరుణ వాల్మీకులాలను ఎస్టీ జాబితాలో కలపాలని పార్లమెంట్లో మాట్లాడిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు తమ రాజకీయ స్వార్థాల కోసం ఆదివాసులను పూర్తి రిజర్వేషన్లు అందకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆదివాసులపై చిత్తశుద్ధి ఉంటే వారికి కేంద్ర ప్రభుత్వం నుండి ఐటీడీఏకు రావలసిన బడ్జెట్ పై దృష్టి పెట్టాలని ఆదివాసులు రిజర్వేషన్ జోలికి వస్తే ఆదివాసి సమాజం ఓటుతో బుద్ధి చెప్పవలసి వస్తుందని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. రిజర్వేషన్ ఎవరో పెట్టిన బిక్ష కాదని ఆదివాసుల అమరవీరుల త్యాగం వల్ల వచ్చిందని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసి హైదరాబాద్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభాత సూర్యుడు
18.03.2025 మంగళవారం
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక



# ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

## పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు ... బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారధులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ -డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జజేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు. ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కన్నుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్నప్నీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.

### పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తు పట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.

# ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ



# కార్బిన్ బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు

## ముంబయి ఇండియన్స్‌కు దూరమయ్యే అవకాశం

ముంబయి ఇండియన్స్ ఆల్ రౌండర్ కార్బిన్ బోష్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ నోటీసులు జారీ చేసింది. ముందుగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడేందుకు అంగీకరించి, హఠాత్తుగా ముంబయి ఇండియన్స్‌తో ఒప్పందం చేసుకోవడమే అందుకు కారణంగా తెలిపింది. సౌతాఫ్రికాకు చెందిన బోష్ ఈ ఏడాది పాకిస్థాన్ మీదే తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో సత్తా చాటడం వల్ల అతడ్ని పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీ పెషావర్ జల్మి తమ జట్టులోకి తీసుకుంది.అయితే గతేడాది జరిగిన ఐపీఎల్ మెగావేలంలో తాము కొన్న దక్షిణాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్ గాయపడడం వల్ల ముంబయి ఇండియన్స్ అతడి స్థానాన్ని బోష్?తో భర్తీ చేసుకుంది. ముందు పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీతో ఒప్పందం చేసుకుని, ముంబయి జట్టుకు మారడంపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బోష్?కు పీసీబీ లీగల్ నోటీసులు పంపించింది.2016లో పీఎస్‌ఎల్ ప్రారంభమైంది. ఇప్పటివరకు ఐపీఎల్, పీఎస్‌ఎల్ ఒకేసారి జరగలేదు. ఈ సారి మాత్రం రెండు లీగ్?లు కొద్ది రోజుల వ్యవధిలోనే జరుగుతున్నాయి. మామూలుగా ఐపీఎల్ కంటే పీఎస్‌ఎల్ ముందు జరుగుతుంది. కానీ ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాల్సి రావడం వల్ల ఐపీఎల్ మొదలైన రెండు వారాలకు పీఎస్‌ఎల్ ప్రారంభం కానుంది. దీంతో బోష్ పీఎస్‌ఎల్?కు దూరమై, ఐపీఎల్‌లోనే కొనసాగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడికి పీసీబీ నోటీసులిచ్చింది. లీగ్ నుంచి నిష్క్రమించడం వల్ల ఎదురయ్యే పరిణామాలను బోష్?కు వివరించింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరింది.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్? కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్?ను ముమ్మరంగా చేశాయి. ఐపీఎల్?లో రాణించాలని విదేశీ ప్లేయర్లు సైతం తీవ్రంగా శ్రమిస్తున్నారు.



# లక్నోకు ఆడనున్న శార్దూల్

## గాయాలతో బాధపడుతున్న లక్నో కీలక ఆటగాళ్లు



భారత ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్.. మళ్లీ ఐపీఎల్లో కనిపించే సూచనలు ఉన్నాయి. తాజాగా తను లక్నో సూపర్ జెయింట్స్ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి గతేడాది మెగా వేలంలో శార్దూల్ ను ఎవరూ కొనుగోలు చేయలేదు. దీంతో అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే తాజాగా లక్నోకి చెందిన వివిధ ఆటగాళ్లు గాయాలతో బాధపడుతుండటంతో శార్దూల్ ను లక్నో తీసుకుందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను స్వయంగా ఆ జట్టు సోషల్ మీడియా హేండిల్లో షేర్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అంతకుముందు తను లక్నో ఆటగాళ్లతో కలిసి హోలీ వేడుకను కూడా పూర్తి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తను లక్నో తరపున ఆడనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి దీనికి సంబంధించిన అప్డేట్ ను అధికారికంగా లక్నో ప్రకటించలేదు. ఎవరినైనా ప్లేయర్లను తీసుకుంటే కచ్చితంగా బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఐపీఎల్లో శార్దూల్ కు అపార అనుభవం ఉంది. మేటీ జట్ల తరపున తను ప్రాతినిథ్యం వహించాడు. చెన్నై సూపర్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్, ఢల్లీక్యాపిటల్స్, రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ (ప్రస్తుతం మనుగడలో లేదు) తరపున ఆడాడు. ఇక గత సీజన్ లో సీఎస్కే తరపున శార్దూల్ ఘోరంగా విఫలమయ్యాడు. 9 మ్యాచ్ ల్లో ఐదు వికెట్లు తీసి, కేవలం 21 పరుగులే చేశాడు. దీంతో మెగా వేలానికి ముందు తనను రిలీజ్ చేశారు. ఆ తర్వాత నవంబర్ లో జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రెండ్రోజులపాటు తను వేలంలోకి వచ్చినా, ఏ జట్టూ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. గతంలో ఆర్పీఎస్ కు ఆడిన అనుభవం ఉండటం, ఆ జట్టు రద్దయినా, సదరు యాజమాన్యానికి చెందిన మరో టీమ్ లక్నో రూపంలో అందుబాటులో ఉండటంతో శార్దూల్ కు మళ్లీ రీ ఎంట్రీకి దారి దొరికింది. ఇక ఐపీఎల్ వేలంలో అన్ సోల్డుగా మిగలడంతో దేశవాళీ క్రికెట్లో ఆడటంపై తను ఫోకస్ పెట్టాడు. ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 24 సగటుతో 15 వికెట్లు తీశాడు. అలాగే రంజీ ట్రోఫీలో 35 వికెట్లతో సత్తా చాటాడు. రంజ్లీ్లో అతని సగటు 22 కావడం విశేషం. అలాగే బ్యాటింగ్ లో విశేషంగా రాణించాడు. ఇక లక్నో జట్టులో మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్ తదితర పేసర్లు గాయాల బారిన పడటంతో వాళ్ల స్థానంలో శార్దూల్ ను లక్నో తీసుకునే అవకాశముంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది. లక్నో తన తొలి మ్యాచ్ ను ఈనెల 24న విశాఖపట్నంలో ఆడనుంది. ఆతిథ్య ఢల్లీక్యాపిటల్స్ తో లక్నో అమీతుమీ తేల్చుకోనుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్?కు తీవ్ర నష్టం

## దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయిన బోర్డు

2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్?కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్?కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడిరది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడిరది. హైబ్రిడ్ మోడల్? వల్ల భారత్?తో మ్యాచ్? దుబాయ్?లో ఆడగా, బంగ్లాదేశ్?తో జరగాల్సిన మూడో మ్యాచ్? వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఒక్క విజయం సాధించకుండానే పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.



# నేను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ బుమ్రా

## మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమం

## బుమ్రాపై విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. జస్‌ప్రీత్ బుమ్రా వరల్డ్ బెస్ట్ బౌలర్ అని కొనియాడాడు. క్రికెట్ కెరీర్‌లోనే తాను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అని తెలిపాడు. అతన్ని ఎదుర్కోవడం సరదాగా ఉంటుందని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా. మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమ బౌలర్. ఐపీఎల్‌లో అతను కొన్నిసార్లు నన్ను ఔట్ చేశాడు. మరికొన్నిసార్లు నేను అతనిపై పే చేయి సాధించాను. అతన్ని నేను ఎదుర్కొన్న ప్రతీసారి చాలా సరదాగా ఉంటుంది. ఎందుకంటే నెట్స్‌లో కూడా మేం మ్యాచ్ ఆడుతున్నట్లే తలపడుతాం. ఐపీఎల్ తరహా ఇంటెన్సిటీని చూపిస్తాం. అతనికి నన్ను ఎలా ఔట్ చేయాలో తెలుసు. నేను ఔటవ్వకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. అతని బౌలింగ్‌ను నేను బాగా ఆస్వాదిస్తాను. అలాగే కఠినంగా భావిస్తాను.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో జస్‌ప్రీత్ బుమ్రాను విరాట్ కోహ్లీ 16 సార్లు ఎదుర్కొని ఐదు సార్లు ఔట్ చేశాడు. కోహ్లీ మాత్రం 147.36 స్ట్రైక్ రేట్ తో 140 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెర లేవనుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండిరగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు బుమ్రా దూరం కానున్నాడు. ప్రస్తుతం అతను వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌పై క్లీన్ ఛీట్ ఇవ్వలేదు. దాంతోనే బుమ్రా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఏప్రిల్‌లో ముంబై ఇండియన్స్‌తో బుమ్రా కలవనున్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆఖరి టెస్ట్‌లో బుమ్రా వెన్ను గాయానికి గురైన విషయం తెలిసిందే.



## నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి 'అర్జున్ S/O వైజయంతి' పవర్ ఫుల్ టీజర్ లాంచ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ లుక్ పోస్టర్, ప్రీ-టీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయశాంతి ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన అర్జున్ S/O వైజయంతి' ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించారు.ఈ చిత్ర టీజర్ ని మేకర్స్ లాంచ్ చేశారు. ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులపై కాల్పులు జరపడంతో టీజర్ ప్రారంభమవుతుంది. చావుకి ఎదురెళ్ళిన ప్రతిసారి ఆమెకు కొడుకు అర్జున్ ముఖం గుర్తుకు వస్తుంది. వైజాగ్‌లో నేరస్థులని నియంత్రించడంలో పోలీసులు, కోర్టులు రెండూ విఫలమైనప్పుడు, అర్జున్ పరిస్థితని తన చేతుల్లోకి తీసుకుంటాడు. చట్టాన్ని ధిక్కరించే ఎవరినీ శిక్షించకుండా ఉండనివ్వనని విజయశాంతి చెప్పడం, అర్జున్ అమ్మకు బర్త్ డే విషెష్ చెప్పడంతో టీజర్ ఎండ్ అవ్వడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. అర్జున్ S/O వైజయంతిలో దర్శకుడు ప్రదీప్ చిలుకూరి యాక్షన్, డ్రామా, భావోద్వేగాలను అద్భుతంగా బ్లెండ్ చేశాడు. మదర్ డ్యూటీ, కొడుకు కోపం, మంచి, చెడుల మధ్య ఒక ఎపిక్ స్టోరీగా ప్రెజెంట్ చేశాడు. నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పటివరకు తన మోస్ట్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ఆంధించాడు. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టాడు. విజయశాంతి కంబ్యాక్ గొప్పగా వుంది. ఆమె తన పాత్ర ఇంటెన్స్ ను, తల్లి యొక్క లోతైన భావోద్వేగాన్ని అద్భుతంగా తెరపైకి తీసుకోచాప్రు. వారి కెమిస్ట్రీ నెరేటివ్ కి డెప్త్ అండ్ ఇంపాక్ట్ ని యాడ్ చేస్తోంది. ఈ టీజర్ ఈ రెండు ప్రధాన పాత్రలని స్ట్రాంగ్ ఇంపాక్ట్ త ప్రెజెంట్ చేసింది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ సినిమా బ్యాక్ డ్రాప్ ని హైలైట్ చేస్తుంది. సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ పవర్ ఫుల్ నేపథ్య సంగీతంతో కథనాన్ని మరింతగా పెంచారు. తమ్మిరాజు ఎడిటర్, స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా అందించారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి, ప్రతి ఫ్రేమ్ లో గ్రాండియర్ కనిపించింది. మొత్తంమీద, టీజర్ వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. త్వరలోనే రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు మేకర్స్.

## వీర ధీర సూర టీజర్ రిలీజ్



చియాన్ విక్రమ్, సేతుపతి, చిత్తా సినిమాలతో పాపులరైన దర్శకుడు ఎస్. యు. అరుణ్ కుమార్ తో కలిసి హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన వీర ధీర సూర అనే రెండు భాగాల యాక్షన్, ఫ్యామిలీ డ్రామా కోసం చేతులు కలిపారు. ఇంట్రస్టింగ్ గా ఈ చిత్రం యొక్క రెండవ భాగం మొదట మార్చి 27న విడుదల కానుంది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్ ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్ ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగెన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్ కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్ ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో SJ సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు.

## మా టుక్ టుక్ సినిమాను చూసి అందరూ ఎంజాయ్ చేస్తారు: దర్శకుడు సుప్రీత్ కృష్ణ



ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డిలు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 21న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా దర్శకుడు సోమవారం సుప్రీత్ కృష్ణ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

**ఈ సినిమా ద్వారా ఏం చెప్పాలనుకుంటున్నారు.**

ఓ క్రికెట్ యాడ్‌లో ఓ వెహికల్ చూసినప్పుడు కలిగిన ఆలోచన ఇది. వెహికల్‌కు లైఫ్ ఉంటే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుంచి వచ్చిన కథ ఇది. ఈ అంశానికి కమర్షియల్ ప్యాకేజీని కలిపి చేసిన చిత్రం టుక్ టుక్. పిల్లల దగ్గరికి టుక్‌టుక్ ఎలా వచ్చింది? ఈ వెహికల్ వెనుక కథ ఏమిటి అనేది ఆసక్తి కరంగా చెప్పాం. ఎంటర్‌టైన్‌మెంట్ తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది.

**ఆర్టిస్టుల ఎంపిక ఎలా జరిగింది?**

సినిమాలో ముగ్గురు టీనేజ్ అబ్బాయిలు అవసరం అందుకే హర్ష, కార్తికేయ, మధును తీసుకున్నాను. అడిషన్ చేసి తీసుకున్నాను. వర్క్ షాప్స్ జరిపి చిత్రీకరణ చేశాం.

**అసలు ఈ కథాంశం ఏమిటి?**

చిత్తూరు నేపథ్యంలో 90 నుండి 20వ దశకంలో జరిగే స్టోరీ. టుక్ టుక్ టైటిల్ వెనుక కూడా ఓ కథ ఉంది. సౌండ్‌ని టైటిల్‌గా పెట్టాలని పెట్టాం. మూవీ చూస్తే తెలుస్తుంది. దీనికి టైటిల్ ఎందుకు పెట్టారు అనే దానికి ఓ అర్థం వుంటుంది. నా నేటివిటి చిత్తూరు నేపథ్యం కావడం నాకు ఈ సినిమాకు ప్లస్ అయ్యింది.

**ఈ సినిమాలో వెహికల్ పాత్రను ఎలా డిజైన్ చేశారు.**

గతం, వర్తమానం, భవిష్యత్ అన్ని తెలిసిన స్కూటర్. మనం ఏదైనా ప్రశ్న అడిగితే దానికి తనదైన శైలిలో సమాధానం చెబుతుంది. ట్రైలర్‌లో చూసినట్టుగానే చిన్న హ్యూమర్ కోసం ఆ వెహికల్ ఉంటుంది. కానీ ఆ వెహికల్ వెనుక మంచి ఎమోషన్ ఉంటుంది.

**రోషన్ నటించిన కోర్టు హిట్ అవ్వడం మీకు ఎంత వరకు ప్లస్ అవుతుందని అనుకుంటున్నారు?**

కోర్టుతో పాటు మా సినిమాపై కూడా రోషన్ మంచి నమ్మకంతో ఉన్నాడు. సినిమా హిట్ అవ్వడం, కోర్డు హిట్ అవ్వడం మా మూవీకి కూడా ప్లస్ అవుతుంది.

## ఈ సినిమాకు నీతో పనిలేదు.. వెళ్లిపో



నయనతారని అభిమానులు 'లేడీ సూపర్‌స్టార్' అని ప్రేమతో పిలుచుకుంటూ ఉంటారు. నిజానికి శిఖరాగ్రాన ఉంటే కానీ 'సూపర్‌స్టార్' బిరుదు నటులకు రాదు. మరి ఆ బిరుదు నయన్‌ని వరించిందంటే.. తను అగ్రస్థానంలో ఉన్నట్టేకదా. దానికి తగ్గట్టే పారితోషికం విషయంలోనూ తోటి హీరోయిన్లకంటే ఎక్కువే డిమాండ్ చేస్తున్నారు నయనతార. ఇప్పుడిదంతా దేనికి? అంటే.. అంతటి స్టార్‌డమ్ ఉన్న నయనతార కెరీర్.. భయంకరమైన అవమానంతో మొదలయ్యిందట. ఆ విషయాన్ని తానే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. 'హీరో పార్థీబన్ డైరెక్ట్ చేస్తున్న సినిమాతో నేను హీరోయిన్‌గా పరిచయం కావాల్సింది. ఆడిషన్ చేసి మరీ ఆయన నన్ను కథానాయికగా తీసుకున్నారు. అయితే.. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల టైమ్‌కి లొకేషన్‌లో ఉండలేకపోయాను. తొలిరోజే లేట్‌గా రావడంతో 'ఈ సినిమాకు నీతో పనిలేదు.. వెళ్లిపో..' అని ముఖంమీదే అనేశారు పార్థీబన్. అందరిముందూ ఆయన అలా అనడంతో మనసు చివుక్కుమంది. క్షమించమని ఆడిగే ధైర్యం కూడా చేయలేకపోయా. తల దించుకొని వెనక్కి వెళ్లిపోయా.' అంటూ గత చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు నయనతార. ఆ తర్వాత హరి దర్శకత్వంలో శరత్‌కుమార్ హీరోగా రూపొందిన 'అయ్యా' చిత్రం ద్వారా నయన్ తమిళతెరకు పరిచయం అయిన తెలిసిందే.

## ఏప్రిల్ 18న 'సారంగపాణి జాతకం'




శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటిలది సూపర్ హిట్ కాంబినేషన్. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత వాళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న మూడో చిత్రం 'సారంగపాణి జాతకం'. ఇందులో ప్రియదర్శి హీరోగా నటించారు. వేసవిలో థియేటర్లలో వినోదాలు పంచేందుకు ఈ సినిమా సిద్ధమైంది. ఏప్రిల్ 18న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. 'సారంగపాణి జాతకం'లో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్‌లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. 'సారంగపాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... ''ఫస్ట్ కాపీతో సహా 'సారంగపాణి జాతకం' సినిమా రెడీ అయ్యింది. త్వరలో సెన్సార్ పూర్తి చేస్తాం. ఏప్రిల్ 18న థియేటర్లలోకి సినిమాను తీసుకొస్తున్నాం. వేసవిలో హాయిగా కుటుంబ సమేతంగా ఎంజాయ్ చేసే చిత్రమిది. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్ లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేశాం. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది'' అని అన్నారు.



## ఏప్రిల్ 11న 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' తో వస్తున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈ సినిమా వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటిగా ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలో సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ప్రదీప్, దీపిక పిల్లిని ఒక రౌడీ గ్యాంగ్ వెంబడిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్ కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది.



## మార్చి 27న మోహన్ లాల్ 'L2 ఎంపురాన్'

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'L2 ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మోహన్ లాల్ ఖురేషిఅబ్రామ్ అలియా స్టీఫెన్ నెదుంపల్లిగా తెరపైకి రాబోతోన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓ'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. అక్టోబర్ 5, 2023న ఫరీదాబాద్‌లో ఈ మూవీ షూటింగ్ గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళతో సహా పలు ప్రదేశాలలో షూటింగ్ జరిగింది. 1:2.8 రేషియోతో అనమోర్ఫిక్ ఫార్మాట్ లో ఈ చిత్రాన్ని రూపొందించారు. సినిమాటోగ్రాఫర్ సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ అఖిలేష్ మోహన్, ఆర్ట్ డైరెక్టర్ మోహన్‌దాస్, స్టంట్ డైరెక్టర్ స్టంట్ సిల్వా, క్రియేటివ్ డైరెక్టర్ నిర్మల్ సహదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215